భూ సమస్యలు కోర్టులో పరిష్కరించుకోవాలి

ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, జూన్ 24 : ప్రజావాణిలో భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడం జరగదని, వాటిని కోర్టులో పరిష్కరించుకోవాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, పరిష్కరించేలా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. భూ, సివిల్ కేసులను సంబంధించి వినతులను కలెక్టరేట్‌లో ఇవ్వవద్దన్నారు. కాగా.. పెండింగ్‌లో ఉన్న రీ యింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రైవేట్ డిగ్రీ కాలేజీ అసోసియేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని దాన్ని కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, ఉట్నూర్ ఆర్డీవోలు వినోద్ కుమార్, జీవకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేట్ డిగ్రీ కాలేజీ అసోసియేషన్ కమిటీ సభ్యులు

దివ్యాంగులను పరిగణలోకితీసుకోవాలి

ప్రతి ప్రభుత్వ శాఖలలో 5కంటే ఎక్కువ పోస్టులు ఉన్నప్పుడు దివ్యాంగులకు కూడా పోస్టులలో పరిగణలోకి తీసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లాలోని దివ్యాంగుల జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా దివ్యాంగుల సమస్యలను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాల్లో , రిజర్వేషన్స్, రోస్టర్, ప్రజాపాలన, కొత్త రేషన్‌కార్డు, గ్రూప్స్, సదరం క్యాంపు, ఆసరా పెన్షన్ సంబంధించిన గురించి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ సొసైటి ద్వారా తయరు చేసిన వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ సాయన్న, డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఈవో ప్రణీత, డీఎం కల్పన, మున్సిపల్ కమీషనర్ ఖమర్ అహ్మద్, ఎస్సీకార్పొరేషన్ ఈడీ శంకర్, ఉపాధి కల్పన అధి కారి మిల్కా, డీఆర్‌డీఏ సిబ్బంది, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, దివ్యాంగులు , సంఘం నాయకులు ఉన్నారు.

దరఖాస్తులను త్వరగా పరిశీలించాలి

పీఎం విశ్వకర్మా యోజన పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను అధికారులు త్వరగా పరిశీలించి పంపించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశ్వకర్మా యోజన పై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 6,061 దరఖాస్తులు చేసుకున్నారని అందులో 1,820 దరఖాస్తులను పరిశీలించారని తెలపారు. మిగితా 4,241 దరఖాస్తులను అధికారులు త్వరగా పరిశీలించి పంపించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ డి.పద్మభేషన్‌రాజు, ఎల్‌డీఎం ప్రసాద్, ఈడీ ఎస్సీకార్పొరేషన్ శంకర్, బీసీ సంక్షేమ అధికారి రాజలింగు, సీఎస్‌సీ డీఎం రాహుల్ , మెప్మా డీఎంసీ కె.శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ప్రయోగశాల నిర్మాణానికి భూమిపూజ

ఇచ్చోడ, జూన్ 24 : బోరిగామ గ్రామంలోని జడ్పీ పాఠశాలలో రూ.13.50 లక్షలతో సైన్స్ ప్రయోగశాల నిర్మాణానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ చేశా రు. అనంతరం పాఠశాలలో నెలకున్న సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, సాబీర్, రమేశ్, నర్సింహారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, దిలీప్ యాదవ్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ

పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి

దిలావర్‌పూర్, జూన్ 24 : మండల కేంద్రమైన దిలావర్‌పూర్ గ్రామంలోని పోలీస్ స్టేషన్‌ను నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి సోమవారం సందర్శించారు. అంతకు ముందు పోలీస్‌లు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను ఆయన పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చె వారి పట్ల మర్యాదగ ప్రవర్తించాలని సూచించారు. చట్టాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహ ణ కల్పించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఇక్కడ నిర్మల్ గ్రామీణ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజేశ్వర్‌లున్నారు.

కాలనీలోని ఇంట్ల ముందు నిలిచిన వర్షం నీరు

భారీ వర్షం ..నిలిచిన నీరు

నిర్మల్ అర్బన్, జూన్ 24 : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం వేకువ జామున వరకు బారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని శాంతినగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, విశ్వనాథ్‌పేట్, సోఫి నగర్, ప్రియదర్శిని నగర్ కాలనీలతో పాటు ఇతర వార్డుల్లో నీరు నిలిచి పోయింది. దీంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడ్డారు. వర్షం నీటిని తొలగించాలని మున్సిపల్ అధికారులను కోరారు.

దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచవద్దు

అధికారులను ఆదేశించిన కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, జూన్ 24 : ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మల్ పట్టణంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శాఖలవారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ధరణి, రెవెన్యూ, వ్యవసాయం, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, డబుల్ బెడ్రూం ఇండ్లు, భూ సమస్యల వంటి అంశాలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయని, సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్‌కుమార్, డీఆర్‌వో భుజంగ్‌రావు, ఆర్డీవో రత్నకల్యాణి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రజలు

ప్రశాంతంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్ష

హాల్‌టికెట్‌ను పరిశీలిస్తున్న పరీక్ష కేంద్రం ఇన్‌చార్జి పున్నారావు

ఎదులాపురం, జూన్ 24 : గురుకుల సంక్షేమ వసతి గృహాల్లో ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం టీజీపీఎస్సీ ద్వారా సోమవారం నిర్వహించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. నలంద కళాశాలలో కేంద్రం ఏర్పాటు చేయగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష కొనసాగింది. అభ్యర్థులు ఉదయం 9 గంటలకు కేంద్రానికి చేరుకోగా వారిని క్షణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు హాల్ టికెట్, ఓరిజనల్ గుర్తింపు కార్డులను పరిశీలించి లోనికి అనుమతించారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు రెండవ పేపర్ నిర్వహించారు. కాగా పరీక్షకు 100 మంది అభ్యర్థులకు గాను 74 మంది హాజరైనట్లు పరీక్ష కేంద్రం ఇన్‌చార్జి పున్నారావు తెలిపారు. రెండవ పేపర్‌కు వంద మందిగా గాను హాజరైనట్లు తెలిపారు. అదే విధంగా ఈ పరీక్ష 29వ తేదీ వరకు కొనసాగుతుందని పరీక్ష కేంద్రం ఇన్‌చార్జి పున్నారావు తెలిపారు. డీఎస్‌వో కిరణ్ కుమార్ , సీఐ ఫణిందర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

సమస్యల పరిష్కారానికి చర్యలు

ఉట్నూర్, జూన్ 24 : గిరిజనుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నామని ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ ప్రాంగణంలోని మీటింగ్ హాల్‌లో గిరిజన దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జీలు తీసుకొచ్చిన గిరిజనుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం నేరేడిగొండ మండలం బుగ్గారాం గ్రామానికి చెందిన స్వాతి తనకు అటవీ హక్కు పత్రంపై పేరు మార్పించాలని, ఇంద్రవెల్లి మండలం మర్కగూడ గ్రామానికి చెందిన భీంరావు తనకి కిరాణ దుకాణానికి రుణం మంజూరు చేయాలని, ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన శశిరేఖ గురుకుల పాఠశాలలో ఉద్యోగం ఇప్పించాలని, నేరేడిగొండ మండలం చించోళి గ్రామానికి చెందిన సూర్యమణి మేకల కొనుగోలుకు రుణం కావాలని తెలిపారు. ఇంకా రుణాలు, డబుల్ బెడ్రూం ఇండ్లు, స్వయం ఉపాధి పథకాలు, సబ్సిడీ వంటి పథకాలు అందించాలని అర్జీలు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కనక భీంరావు, డీడీ దిలీప్‌కుమార్, అదనపు వైద్యాధికారి మనోహర్, ఆర్‌సీవో గంగాధర్, ఏవో రాంబాబు, ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, డీపీవో ప్రవీణ్, మేనేజర్ లింగు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

భైంసాటౌన్, జూన్ 24 : మండలంలోని తిమ్మాపూర్‌లో ఇటీవల మృతి చెందిన, వివిధ ప్రమాదాలకు గురై విశ్రాంతి తీసుకుంటున్న బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ పరామర్శించారు. అధైర్య పడొద్దని అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.

నేడు భూమిపూజ

పెంబి, జూన్ 24: పెంబి–రాజురా రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు భూమి పూజ చేయనున్నట్లు ఆర్‌ఎండ్‌బీ డీఈ మల్లారెడ్డి సోమవారం తెలిపారు. రెండు బ్రిడ్జిలు, రోడ్డు నిర్మాణంతో నిర్మల్ జిల్లాకు చేరుకోవడానికి 10 కి మీ దూరభారం తగ్గడంతో పాటు రాజురా, పెంబి మండల వాసులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

నోట్ బుక్స్ అందజేత

దస్తురాబాద్,జూన్ 24 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు విరాళంగా నోట్ పుస్తకాలను ప్రధాన ఉపాధ్యాయుడు కోట వేణుతో కలిసి ప్రజా ప్రతినిధులు,అధికారులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సంతపూరి శారద శ్రీనివాస్, ఎంపీపీ సింగరి కిషన్, మాజీ సర్పంచ్ నిమ్మతోట రాజమణిశివయ్య, ఎంపీడీవో రమేశ్, కాంప్లేక్స్ హెచ్ఎం గంగాధర్, హెచ్ఎం కేవీ నర్సయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

పిచ్చి కుక్కల పట్టివేత

నిర్మల్ అర్బన్, జూన్ 24 : నిర్మల్ పట్టణంలోని పలు వార్డుల్లో కుక్కలు ప్రజలను తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ఇటీవల గాజుల్‌పేట్ కాలనీలో, ఆదివారం నాయుడివాడ కాలనీ, బంగల్‌పేట్ కాలనీలలో గాయపర్చిన విష యం తెలిసిందే.. దీంతో పట్టణ వాసు లు కుక్కల బెడద నుంచి పట్టణప్రజల ను రక్షించాలని కోరుతూ గతంలో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన మున్సిపల్ అధికారులు అన్ని వార్డుల్లో దశల వారీగా కుక్కలను పట్టుకెలుతామని సిబ్బంది తెలిపారు.

ఆ పాఠశాలలో చేర్పించొద్దు

బోథ్, జూన్ 24 : మండల కేంద్రంలోని వాసవి విద్యానికేతన్ పాఠశాలకు ఈ విద్యా సంవత్సరంలో రెన్యువల్ గుర్తింపు లేనందున ఆ పాఠశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించొద్దని ఎంఈవో భూమారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు ఈ విష యాన్ని గమనించి వేరే పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.

రూ.70 వేల జరిమానా

బోథ్, జూన్ 24 : బోథ్ మండలంలోని నారాయణపూర్‌కు చెందిన జాదవ్ రమేష్ పలు మార్లు సారా తయారు చేస్తూ దొరికినందుకు సోమవారం రూ.70 వేల జరిమానా చెల్లించినట్లు ఇచ్చోడ ఎక్సైజ్ సీఐ ఎండీ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు. జరిమానా రసీదును అప్పగించారు. భవిష్యత్తుల్లో సారా తయారు చేయొద్దని సూచించారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ రూరల్, జూన్ 24 : అన్ని శాఖ అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిస్కరించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. సోమవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. ఇరిగేషన్, విద్య, వైద్యం, వ్యవసాయంపై అధికారులు దృష్టి సారించాలని అదేశించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహణ కల్పించాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అంతకు ముందు అన్ని శాఖ అధికారులు తమ నివేధికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోయిద్, వైస్ ఎంపీపీ వాల్‌సింగ్, తహసీల్దార్ శివ రాజ్, ఎంపీడీవో సునిత, మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

రెండో బెటాలియన్ కమాండెంట్‌గా నితికపంత్

ఐపీఎస్ అధికారి నితికపంత్

ఎదులాపురం,జూన్24: ఆదిలాబాద్ జిల్లా యాపల్‌గూడ రెండో బెటాలియన్ కామాండెంట్‌గా ఐపీఎస్ నితికపంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా 28 మంది ఐపీఎస్ అధికారు లను బదిలీ చేస్తు ఉత్తర్వులు వచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఆదిలాబాద్ యాపల్‌గూడ రెండవ బెటాలి యన్ కమాండెంట్ నితికపంత్‌ను బదిలీ చేశారు.

యువకుడి ఆత్మహత్య

కుంటాల, జూన్, 24 : మండలంలోని ఓలా గ్రామంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం అర్ధరాత్రి సమయంలో బొమ్మన ప్రకాష్ (36)ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతను ఎల్లక్టీషియన్‌గా ఒక పాఠశాలలో పనిచేస్తూ జీవనం గడిపేవాడు. గత కొన్ని రోజుల నుంచి మద్యంకు అలవాటు పడి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ రజనీకాంత్ తెలిపారు.

ఒకరి అరెస్ట్

భైంసా, జూన్, 24 : ఒక వర్గం మనోభావాలు దెబ్బతినేలా ఫొటో ఎడిట్ చేసి సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ సోమవారం తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో స్టేటస్ పెట్టిన వ్యక్తిపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. సదరు వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

రాణీ దుర్గామాత వర్ధంతి

ఉట్నూర్ రూరల్, జూన్ 24 : సోమవారం మండలంలోని గుసాడి గుట్టలో రాణీ దుర్గామాత వర్ధంతిని రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెందూర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావు, న్యాయవాది గోపి, బీఈడి కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, జీవ వైవిధ్య కమిటి సబ్యుడు మర్సుకోల తిరుపతి ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలి

● ఎంపీపీ అజిడే జయశ్రీ ● ప్రశాంతంగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

సర్వసభ్య సమావేశంలో ప్రగతి నివేదికను వినిపిస్తున్న అధికారి

బజార్‌హత్నూర్ జూన్ 24 : వర్షకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ అజి డే జయశ్రీ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అజిడే జయశ్రీ ఆధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా మండలంలోని ఆయాశాఖల అధికారులు తమతమ ప్రగతి నివేధికలను చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎంపీపీ అజిడే జయశ్రీ మాట్లాడుతూ..సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల వారిగా హెల్త్‌క్యాంపులు నిర్వహించి ప్రజలకు వైద్యసేవలందించాలని కోరారు. అంతే కాకుండ విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడుతూ..మండలంలో విద్యుత్ సమస్యలు గుర్తించి విద్యుత్ సమస్యలను తొలగించాలని సంబంధిత శాఖ ఏఈతో తెలిపారు. ఆయాశాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను తెలియజేశారు. అంతకుముందు ఎంపీపీ జయశ్రీ, జడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీలకు తమ పదివికాలం ముగియడంతో ఐదుఏళ్ల పాటు చేసిన సేవలను కొనియాడుతు ఎంపీడీవో శ్రీనివాస్, ఆయాశాఖల అధికారులు పుష్పగుచ్చలు, శాలువతో సత్కరించి సన్మానించారు. ఈకార్యాక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, జడ్పీటీసీ నర్సయ్య, ఎస్సై నరేశ్, వ్యవసాయధికారి ప్రమోద్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

తాంసి, జూన్ 24 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేస్తామని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి, లింగారెడ్డి, కృష్ణా రెడ్డి, గడుగు గంగన్న, వెంకన్న, నారాయణ పాల్గొన్నారు.

రైతు పక్షపాతి రేవంత్‌రెడ్డి

ఖానాపూర్, జూన్ 24 : సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. రైతులకు ఎకకాలంలో పంట రుణం రెండు లక్షల మాఫీ చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు సోమవారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మ న్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోశ్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

జైనథ్(బేల), జూన్ 24 : మారుమూల ఆదివాసీ గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామా రూపేష్ రెడ్డి అన్నారు. సోమవారం బేల మండలంలోని వంజరిగూడ, ఖార, గరకగూడ గ్రామాలను సందర్శించారు. అక్కడ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, గిరిజనులు ఉన్నారు.

జామ్ గురుకులంలో కెప్టెన్ ఎన్నిక

సారంగాపూర్, జూన్ 24 : మండలంలోని జామ్ బాలికల గురుకుల విద్యాలయంలో సోమవారం స్కూల్ కెప్టెన్ ఎన్నికలు నిర్వహించారు. స్కూల్ కెప్టెన్‌గా విజయలక్ష్మి, వైస్ కెప్టెన్‌గా వైష్ణవి, లిటరీటరీ కెప్టెన్‌గా సుహాని, కల్చర్ సెకరేటరీగా రుశిత, హెల్త్‌కెప్టెన్‌గా వర్షలను ఎన్నుకున్నారు. ఇక్కడ ప్రిన్సిపాల్ రమాకళ్యాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఎంసీఏ సమావేశం

తలమడుగు, జూన్ 24 : మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం సొసైటీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11.30 నిమిషాలకు ఎంసీఏ సమావేశం నిర్వహిస్తున్నట్లు సీఈవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలి

డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్

ఎదులాపురం, జూన్ 24 : పరిసరాల పరిశుభ్రత పాడిచడంతో పాటు ప్రతి శుక్రవారం డ్రైడే కచ్చితంగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. సోమవారం డీఎంహెచ్‌వో సమావేశ మందిరంలో పీహెచ్‌సీ డాక్టర్లు, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీ లకు సీజనల్ వ్యాధులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ వో డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడు తూ..వర్షాకాలంలో దోమలవల్ల, కలుషిత నీటివల్ల వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని సిబ్బంది అందుబాటులో ఉండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి పీహెచ్‌సీలో రాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేసి వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ ఎం శ్రీధర్, వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

చట్టాలపై అవగాహన

జైనథ్, జూన్ 24 : మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సోమవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సఖి కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత జిల్లా మిషన్ కోఆర్డినేటర్ యశోద బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ గురించి వివరించారు. కార్యక్రమంలో సఖి కేంద్రం సిబ్బంది కేసు వర్కర్ నాగమణి ప్రిన్సిపాల్ ఉన్నారు.

అంత్యక్రియలకు రూ.20వేలు..

నార్నూర్, జూన్24 : మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో వంటమనిషిగా విధులు నిర్వహిస్తున్న బాలాజీకాంబ్లే అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.20వేలు అందజేశారు. ఇక్కడ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు కేబీసీ నారాయణ, నార్నూర్ వార్డెన్ అనిత,జిల్లా కార్యదర్శి జంగు,రాంభా,మోతుబాయి, కమల, భారత్, భగవాన్ ఉన్నారు.

మున్సిపల్ చైర్మన్ పర్యటన

నిర్మల్ అర్బన్, జూన్ 24 : నిర్మల్ పట్టణంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని ప్రియదర్శిని నగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీల్లో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ పర్యటించారు. రోడ్డుపై గుంతలు ఏర్పడి వర్షం నీరు నిలవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాలనీ వాసులు చైర్మన్ దృష్టికి తీసుకెల్లారు. వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందితో రోడ్లపై నిలిచిన నీటిని తొలగించాలని ఆదేశించారు. కౌన్సిలర్ నవనీత–సురేందర్ తదితరులున్నారు.

లారీ ఢీకొని ఒకరి మృతి

భైంసా, జూన్, 24 : పట్టణంలోని భోకర్ చౌరస్తా సమీపంలో ఆదివారం అర్ధరాత్రి లారీ ఢీకొన్న ఘటనలో దేగాం గ్రామానికి చెందిన చెట్టుకింది మోహన్ (35)మృతి చెందా డని ఎస్ఐ ఎండీ షరీఫ్ తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. సోమవారం మృతుడి సోదరుడు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి

బోథ్, జూన్ 24 : ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బోథ్ మండలకేంద్రంలో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా స్క్రీనింగ్ కమిటీ సభ్యులు గొర్ల రాజు యాదవ్ సోమవారం కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ నియోజకవర్గ కేంద్రంలో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

తలమడుగు, జూన్ 24 : మండలంలోని కప్పర్‌దేవికి వెళ్లే రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సోమవారం ఆదివాసీ గ్రామస్తులు ఎంపీడీవో శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా